“ఒక ముస్లింను తిట్టుట, దూషించుట, శాపనార్థాలు పెట్టుట అవిధేయత అవుతుంది; మరియు అతనితో కొట్లాటకు దిగుట, యుద్ధానికి దిగుట అవిశ్వాసము.”

అబ్దుల్లాహ్ ఇబ్న్ మస్’ఊద్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: “ప్రవక్త్ర సల్లల్లాహు
అలైహి వసల్లం ఇలా పలికినారు: “ఒక ముస్లింను తిట్టుట, దూషించుట, శాపనార్థాలు
పెట్టుట అవిధేయత అవుతుంది; మరియు అతనితో కొట్లాటకు దిగుట, యుద్ధానికి దిగుట అవిశ్వాసము.”
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఒక ముస్లిం తన ముస్లిం సోదరుడిని శపించడం, అవమానించడం, దూషించడం నుండి ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం నిషేధించారు; ఇది ఒక విధమైన అనైతికత, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంకు అవిధేయత చూపుట అవుతుంది; మరియు ఒక ముస్లిం తన ముస్లిం సోదరుడితో పోరాడటం ఒక అవిశ్వాస చర్య, అయితే అది “కుఫ్ర్ అస్గర్’ అవుతుంది (తక్కువస్థాయి కుఫ్ర్ – చిన్నపాటి అవిశ్వాసము).

https://sunnah.global/hadeeth/te/show/5333